

2లో

## వంగవీటి రంగా కు జనసేన నాయకుల ఘన నివాళి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 27 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 302

# రెవిన్యూ సదస్సుల తోనే భూ సమస్యలు పరిష్కారం

- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా
- పాల్గొన్న ఎమ్మెల్యే కందుల





అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 26):

రెవెన్యూ సదస్సు లతో భూమి సంబంధించిన సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు.మండలం లోని బోడపాడు గ్రామంలో గురువారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇదే మంచి అవకాశం అని అన్నారు.అనంతరం బోడపాడు,ఇడుపూరు గ్రామలలో జగనన్న కాలనీలలో గృహ నిర్మాణ పనులను ఆమె , ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ ప్రభుత్వంలో ప్రతి రెవిన్యూ సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు రెవెన్యూ సదస్సులు డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని అన్నారు.అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించామని కొన్నిసమస్యలకు 2లో

## నేడు విద్యుత్ చార్జీల బాదుడుపై వైసీపీ పోరుబాట

### - కార్యకర్తలు తరలి రావాలని అన్నా పిలుపు




అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 26):

విద్యుత్ చార్జీలు పెంచను ఇంకా తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే రూ. 15,485.36 కోట్లు భారం ప్రజలపై మోపడం తో సిఎం చంద్రబాబు మోసాన్ని ఎండగడుతు నేడు విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు తెలిపారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలతో కలిసి వైయస్.ఆర్.సీపీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డి ఈ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతు కరెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ఇవ్వనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గం 2లో

## జోరు వర్షం లోనూ రెవిన్యూ సదస్సు

### - తడిసిన మిర్చి ని పరిశీలించిన కలెక్టర్, గూడూరి ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,త్రిపురాంతకం (డిసెంబర్ 26):

ఒకపక్క జోరు వర్షం..మరో పక్క అధికారుల ఉరుకులు పరుగులు.. మండలం లోని ఎండురివారి పాలెం గ్రామంలో ఈ సందడి నెలకొంది.జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా రెవెన్యూ సదస్సు లో పాల్గొనేందుకు గురువారం మండలం లోని ఎండూరివారిపాలెం వచ్చారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. తుఫాన్ ఉన్నప్పటికీ ఆమె,తన పర్యటనలో మార్పులు చేసుకోలేదు. టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తో కలిసి ఆమె వర్షాలకు తడిచిన మిర్చి వంటి పంటలను పరిశీలించారు.రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ సమస్యకు పరిష్కారాన్ని చూపిస్తామని హామీ ఇచ్చారు.గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు రెవెన్యూ సదస్సులు డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని అన్నారు. అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించామని కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తామని కొన్ని సమస్యలను అధికారులు విచారణ చేసి త్వరలో పరిష్కారం చూపిస్తారని మ్యుటేషన్లకు ఎటువంటి రుసుము లేకుండా తక్షణ పరిష్కారం చూపిస్తామని అన్నారు.గతంలో దౌర్జన్యాలకు గురై భూములు కోల్పోయిన ప్రతి 2లో

## వంగవీటి రంగా కు జనసేన నాయకుల ఘన నివాళి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 26): జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం లో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాలఆశాజ్యోతి, పేదల గుండెల్లో కొలువైన ప్రజానాయకులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, రఘుపతి శివ, మర్రి రమణ, పేరూరి భాస్కర్, ఇ.వెంకటేశ్వర్లు(ఇవిఎల్), బెల్లంకొండ గోపి, ఆకుల గురవయ్య, శాసనాల రంగనాథ్, తిరుపతయ్య, గోవిందస్వామి, కాలంగి వెంకటేశ్వర్లు, బండి రాజా రమేష్, బెల్లంకొండ రామకృష్ణ, పిన్నెబోయిన శ్రీనివాసులు, బట్టగిరి మురళీధర్ రెడ్డి,దుగ్గి రామిరెడ్డి, న్యాయవాది ఉమ్మడి రవీంద్రా,మట్టం శ్రీను, ఈర్లపాటి రమణ, ఈర్లపాటి సుబ్బారావు, తిరుమలశెట్టి వీరయ్య, కంబం వెంకట రమణ,పిచ్చయ్య, శివ సింగ్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు ఆవుల వెంకట్, యాదగిరి శివ, రాంబాబు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సుల తోనే భూ సమస్యలు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తామని కొన్ని సమస్యలను అధికారులు విచారణ చేసి త్వరలో పరిష్కారం చూపిస్తారని, మ్యూటేషన్లకు ఎటువంటి రుసుము లేకుండా తక్షణ పరిష్కారం చూపిస్తామని అన్నారు.గత ప్రభుత్వంలో దౌర్జన్యాలకు గురై భూములు కోల్పోయినప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వంలో న్యాయం చేస్తామని అన్నారు.ఒక బోడపాడు గ్రామంలోని దాదాపు 75 అర్జీలు వచ్చాయని తక్షణమే ఈ సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు.బోడపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయుడు పాఠశాలకు చేసిన సేవలను శభాష్ అని అభినందించారు. అనంతరం జోరు వర్షంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా లు మార్కాపురం పట్టణ శివారులో ఉన్న చెన్నరాయుని పల్లి దగ్గర ఉన్న ఇందిరమ్మ ఫేజ్ -1, ఇందిరమ్మ ఫేజ్ -2 లో అసంపూర్ణంగా ఉన్న గృహాలను పరిశీలించారు. అనంతరం ఈ కాలనీలకు ఏ విధంగా నీరు విద్యుత్ సైడ్ డ్రైనేజీలు తదితర మౌలికసదుపాయాలు కల్పించాలో చర్చించారు. అనంతరం మార్కాపురం పట్టణ వాసులకు గృహ సదుపాయం కల్పించడానికి ఉద్దేశించిన అసంపూర్ణంగా ఉన్న జగనన్న కాలనీ మార్కాపురంమండలంలోని ఇడుపూరు గ్రామంలో సందర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ ఎమ్మార్వో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ డి వి ఎస్ నారాయణరావు,డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వోలు ధనంకుల రామయ్య, గాలిబ్ , హౌసింగ్ ఏఈ చందు, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి, మాలపాటి వెంకటరెడ్డి,నీటి సంఘం అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, తొలిచూరి అల్లూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జోరు వర్షం లోనూ రెవిన్యూ సదస్సు

మొదటి పేజీ తరువాయి

ఒక్కరికి ఈ ప్రభుత్వంలో న్యాయం చేస్తామని అన్నారు. గ్రామంలోని ప్రజలు ఇచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కారం చూపుతామని అన్నారు. జోరు వర్షం సైతం లెక్కచేయకుండావర్షాలకు దెబ్బతిన్న వరి ధాన్యం, మిర్చి, మొక్కజొన్న గింజలను టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు,జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సబ్ కలెక్టర్ త్రివినాగ్, తహశీల్దార్ శ్రీనివాస్,రెవిన్యూ అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ చార్జీల బాదుడుపై వైసీపీ పోరుబాట

మొదటి పేజీ తరువాయి

4 మండలాలు, జడ్పీటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డు మెంబర్లు, వివిధ హోదా పదవులు ఉన్న నాయకులు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇన్చార్జి అన్నా రాంబాబు కోరారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల



- వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు మంజూరు
- మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించండి
- మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించిన శాసనాల

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 26):

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిడిపి రాష్ట్ర పరిశీలకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం గురువారం సాయంత్రం అమరావతి సెక్రటేరియట్ బ్లాక్-1 లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పశ్చిమ ప్రకాశానికి వర ప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు రూ 2,000 కోట్ల నిధులను మంజూరు చేయాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పూర్తిచేసి ఈ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రజలచిరకాల వాంఛ అయిన మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అలాగే తాను పార్టీ ఆవిర్భావం నుండి గత 42 సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేస్తూ వచ్చానని, దాదాపు గా40 సార్లు వివిధ అసెంబ్లీ ,పార్లమెంటు నియోజక వర్గాలకు పార్టీ పరిశీలకులుగా వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేశానని,కావున ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తనకు అవకాశం కల్పించాలని పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, ముఖ్యమంత్రి చంద్రబాబు ను కోరారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# విద్యుత్ చార్జీల పెంపు నిరసన గా నేడు వైకాపా పోరుబాట

**- పార్టీ శ్రేణులు తరలిరావాలని తాటిపర్తి పిలుపు**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 26): కరెంట్ చార్జీలు పెంచను ఇంకా తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే రూ.15,485.36 కోట్లు భారం ప్రజలపై మోపడంతో చంద్రబాబు మోసాన్ని ఎండగడుతు ప్రజలతో కలిసి వైయస్.ఆర్.సీపీ ఆధ్వర్యంలో 27వ తేదీ ఉదయం 9 గంటలకు యర్రగొండపాలెం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతు కరెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాలు జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డు మెంబర్లు, వివిధ హోదా పదవులు ఉన్న నాయకులు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ కోరారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా జరగబోవు నిరసన ర్యాలీలని జయప్రదం చేయాలి

**- వైకాపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పిలుపు**




(అగ్ని ప్రతినిధి, దర్శి)కరెంట్ చార్జీల బాదుడు పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా జరగబోవు నిరసన ర్యాలీల ని జయప్రదం చేయాలని ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కోరారు. గురువారం దర్శి పార్టీ ఆఫీస్ లో జరిగిన విలేకర్ల సమావేశం లో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు కరెంట్ చార్జీలు తగ్గిస్తాము అని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారం లోకి వచ్చాక ప్రజల చార్జీలు పెంచి పేదల నెత్తిన భారాలు వేస్తున్నారు అని అన్నారు .కావున పెంచిన ట్రూ అప్ చార్జీలు తగ్గించాలని, ఎస్సీ, ఎస్టీ లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలని రేపు అన్ని నియోజక వర్గాలలో నిరసన ర్యాలీ లు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ , పలువురు జడ్పీటీసీ లు,మాజీ ఎంపీపీ లు,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు నాయకులు పాల్గొన్నారు




# భూపతి పల్లి, బోందలపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్26): మండలంలోని భూపతి పల్లి, బోందలపాడు గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.మిరప పంటలో సస్యరక్షణ చర్యలపై ఉద్యాన అధికారి డి.రమేష్ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మిరప పంటను పరిశీలించి, రైతులకు విరప పంటలో చేపట్టవలిసిన సస్యరక్షణ చర్యల లో భాగంగా నివారణకు స్పినోటారం 11.7 ఎస్సి %ూ%.5 మి లీ/ లీ లేదాఫ్లూఆక్సమెటమైన్10%...2మి. లీ/లీటర్స్ లేదా స్పైనోసాడ్ 45%ఎస్సి. 2 మి. లీ/లీటర్లు, మిరపలో కుచ్చు ముడతన నివారణకు సూక్ష్మ పోషకాలు లోపం వలన కొత్తగా పుట్టే ఆకులు పూర్తిగా విప్పా రకుండా ఈ కుచ్చు ముడత వస్తుందని, ఇది దోమ లేదా నల్లి వలన వచ్చే ముడత కాదని, రైతులు ఈ ముడత దోమ వలన వచ్చిందని విపరీతంగా దోమకు సంబంధించిన మందులు వాడుతున్నాకాని ఆ ముడత తగ్గదు. దీని నివారణకు కాల్షియం నైట్రేట్ 1 కేజీ, మెగ్నీషియం సల్ఫేట్ 1 కేజీ, బోరాన్ 0.5 కేజీ 13-0-45 2 కేజీలు ఒక ఎకరానికి చొప్పున స్ప్రే చేసిఈ కుచ్చు ముడతను నివారించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత ఈ ముసురు వాతావరణంలో కాయ మచ్చ తెగులు సోకే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే క్లోరోథలోనిల్ (కవచ్) 250 గ్రాములు ఒక ఎకరానికి లేదా కాబ్రియోటాప్ 600 గ్రాములు ఒక ఎకరానికి లేదా ప్రొఫైనేబ్ 500 గ్రాములు ఎకరానికి చొప్పున స్ప్రే చేయాలని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు, శనగ పంటలో ఈ వర్షానికి నీటి నిలువ లేకుండా చూడాలని అదేవిదంగా ఎండు తగులు శనగపచ్చ పురుగు ఆశించే అవకాశం ఉంది కావున పురుగు నివారణ చర్యలు గా ఒక ఎకరానికి ఇమామేక్టిన్ బెంజోయెట్100 గ్రాములు, హేగ్జాకొనాజోలు 400మి లీ ఒక ఎకరానికి చొప్పున పిచికారీ నివారించు కోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపతిపల్లి, బొందలపాడు యం.పీ.ఈ.ఓ రమణి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనం పెంచాలి

**- సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాలను అమలు చేయాలి**

అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్26): ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో మార్కాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ కార్మికులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే సుబ్బరాయుడు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలను జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని ,16 రోజులు సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి తెలియజేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పై కార్మికులు ఆశలు పెట్టుకున్నారని, ముఖ్యంగా ఇంజనీరింగ్ కార్మికులు వేతనాలు పెంచలేదని గత ప్రభుత్వంపై కసితో తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఓట్లు వేసి గెలిపించారని గెలిచిన తర్వాత కార్మికులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను, లోకేష్ బాబుని, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను పలుమార్లు తమ సమస్యలు పరిష్కరించమని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో ఆందోళన బాట పట్టాల్సింది వచ్చిందని ఆయన తెలియజేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పనికి తగిన విధంగా వేతనాలు చెల్లించడం లేదని జీవో 11,36 ప్రకారం వేతనాలు చెల్లించవలసి ఉన్న అమలుకావటం లేదని అన్నారు.అత్యధిక మంది కార్మికులకు 15000 మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని అతి తక్కువ వేతనంతో ప్రమాదకరమైన పనులు నిర్వహిస్తున్న రిస్క్ అలవెన్స్ లు ఇవ్వడం లేదని ఈ పరిస్థితుల్లో కుటుంబాలు గడవని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల దశలవారీగా జరుగు పోరాటాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేస్తారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జి హరి,ఎస్ ఇమాంసా,రమణ, పి సలాం ఖాన్, కనకయ్య, సమ్మద్, పి శీను, ఎం అల్లూరయ్య ,ఎన్ శ్రీను నాసరయ్య పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గుంతలను పూడ్చిన తర్లుపాడు యువత



- అధ్వాన్నంగా తర్లుపాడు - మార్కాపురం రహదారి
- పాలకులు, అధికారులు పట్టించుకోక పోవడం తో రంగం లోకి దిగిన యువత
- యువతను అభినందించిన వాహన చోదకులు

తర్లుపాడు నుండి మార్కాపురం ప్రధాన రహదారిలో గల గుంతలను తర్లుపాడు యువత పూడ్చి శభాష్ అనిపించుకున్నారు. మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం నుండి మార్కాపురం వెళ్లే ప్రధాన రహదారి గుంతలను తలపిస్తూ నరక రహదారిగా మారిందని, ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని వాహన దారులు ఈ మార్గం లోవెళ్ళాలి అంటే అద్వానంగా ఉందని నూతన డబల్ రోడ్డు వేసేందుకు ఎన్ని ప్రభుత్వాలు మారిన కూడా ఇప్పటికి నోచుకోలేని పరిస్థితి నెలకొన్నదని దుర్భరంగా రోడ్డు ఉందని తర్లుపాడు యువత బాలరాజు, పొదిలి కృష్ణ, షేక్ మాలిక్, శ్రీధర సుమంత్, కొండెబోయిన సునీల్, పోడతరపు మణి, మెండెం ప్రవీణ్, ఓబిలిబోయిన వేణు, రాచకొండా బాబు గ్రహించి తర్లుపాడు నుండి కమల స్కూల్ వరకు ఉన్న గుంతలను తలో ఒక రూపాయి వేసుకొని యువత సొంత ఖర్చుతో రహదారిలో గల గుంతలను బూడ్చారు. ఈ సందర్భంగా దారిన వెళ్లే వాహన దారులు,ప్రజలు యువతని అభినందించారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు స్పందించి తర్లుపాడు నుండి మార్కాపురం డబల్‌రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

(సుమంత్ శ్రీధర, అగ్ని రిపోర్టర్, తర్లుపాడు)

యువత దేశానికి వెన్నెముక..యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు అని వింటూ ఉంటాం. వినడమే కాదు.. కళ్ళారా చూసే యోగం తర్లుపాడు వారికి దక్కింది. మండల కేంద్రము తర్లుపాడు నుంచి నియోజకవర్గ కేంద్రం మార్కాపురం పట్టణానికి దూరం పట్టుమని పది కిలోమీటర్లు. ఇందులో దాదాపు ఎనిమిది కిలోమీటర్ల మేర రహదారి గుంతలు పడడంతో వాహన చోదకులు నరకం చూస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గం లో ప్రయాణం చేస్తుంటాయి. రహదారి గుంతల మయం అయినా దశాబ్ద కాలంగా పాలకులు, అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం ఈ ప్రాంత వాసుల దౌర్భాగ్యం అని చెప్పాల్సిందే. అయితే ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశిస్తూ ఉండకుండా తర్లుపాడు యువత మహత్తర కార్యక్రమం నిర్వహించారు. అగ్ని పత్రిక లో, ఆర్కే అగ్ని న్యూస్ లో ఈ రహదారి దౌర్భాగ్య పరిస్థితి పై కథనాలు ఇచ్చింది.. మొత్తం మీద యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు అని నిరూపించారు తర్లుపాడు యూత్...!







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :



# ఎస్సీ కులగణనపై సోషల్ ఆడిట్

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

ఎస్సీ వర్గీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీల జనాభా, వారి వివరాలపై సోషల్ ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మీడియా కు సోషల్ ఆడిట్ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ఎస్సీ కులగణన వివరాలను గురువారం నుంచి గ్రామ, వార్డు సచి వాలయాల్లో ప్రదర్శించనున్నారు అని అన్నారు. జిల్లా లోని ఎస్పీ పౌరులకు దీనిపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే గురువారం నుంచి 31 వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో సమర్పించవలెనని సూచించారు. తర్వాత జనవరి6 వరకు అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని చెప్పారు. సమగ్ర వివరాల సేకరణ అనంతరం 10 వ తేదీ న కులగణన తుది వివరాలను మీ గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించబడునని ఆమె చెప్పారు. ఈ మేరకు జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిందని తెలిపారు.

మూడు దశల్లో తనిఖీ:

పేరు, ఆధార్ సెంటరు, పుట్టిన తేదీ, వయసు, ఉపకులం, మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి, వ్యవసాయం, ఇతర వివరాలను మీ గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. ఈ డేటాపై అభ్యంతరాలను సచివాలయంలో వీఆర్వో స్వీకరిస్తారు. వీటిని మూడు దశల్లో తనిఖీ చేస్తారు. పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను వీఆర్వో పరిశీలించి వివరాలను మండల ఆర్.ఐ.కి నివేదిస్తారు. వీటిని మండల ఆర్.ఐ.పునఃపరిశీలించి మండల తహసీల్దారుకు సిఫారసు చేస్తారు. తర్వాత తహసీల్దారు, వీఆర్వో,ఆర్.ఐ.ల నివేదికలోని వివరాలు పోర్టల్ లో పొందుపరుస్తారు. పొందు పరిచిన వివరాల్లో కచ్చితత్వాన్ని పెంపొందించేందుకు జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ సహాయ సాంఘిక సంక్షేమ అధికారుల తో 50 మంది వివరాల్ని ర్యాండమ్ గా తనిఖీ చేస్తారు. ఈ సోషల్ ఆడిట్ను జిల్లా కలెక్టర్, ఆర్డీవోలు జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమ మరియు సాధికారత అధికారి సహకారంతో పర్యవేక్షిస్తారు.కావున, ప్రకాశం జిల్లాలోని అందరూ ఎస్సీ పౌరులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు.



# మండల అభివృద్ధికి కృషి చేస్తా

## - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

ఒంగోలు మండల అభివృద్ధికి కృషి చేస్తామని, గ్రామాలలో సమస్యలపై సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన అన్నారు. గురువారం ఒంగోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు ఎంపీపీ పి మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఒంగోలు రూరల్ మండలంలోని గ్రామాలలో రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తేవాలని ఆయన కోరారు. సమావేశంలో ఎమ్మార్వో, ఎండిఓ, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ భారం మోపాలని ఈఆర్సీకి సిఫార్సు చేసింది జగనే



## - మంత్రి గొట్టిపాటి రవికుమార్

(అగ్ని ప్రతినిధి, అమరావతి)


వైకాపా ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వాళ్లే ధర్నాకు పిలుపు నివ్వడం హాస్యాస్పదమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ప్రపంచంలో ఈ తరహా వింత పోకడ ఎక్కడా చూసి ఉండమని ఎద్దేవా చేశారుకలెక్టరేట్లలో ధర్నా లు చేయడం కాదని,ఉండవల్లిలో జగన్ ఇంటి ముందు చేయాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారుప్రజలపై విద్యుత్ భారం మోపాలని ఈఆర్సీకి సిఫార్సు చేసింది జగన్ కాదా? అని ప్రశ్నించారు. గతంలో తెదేపా ప్రభుత్వం రాష్ట్రానికి మిగులు విద్యుత్ ఇచ్చింది. విద్యుత్ రంగ వ్యవస్థలను జగన్ ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసు. అనుయాయులకు దోచిపెట్టేందుకు అధిక ధరలతో కొనుగోళ్లు చేశారు. రాష్ట్రాన్ని రివర్స్ పాలనతో అట్టడుగు స్థాయికి తీసుకెళ్లారు" అని గొట్టిపాటి రవికుమార్ అన్నారు.






# అన్నివేళలా ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు



(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

జిల్లాలో ప్రజలకు అన్ని వేళలా ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం ఆయన ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును, ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని పులిపాడు సచివాలయం పరిధి లో గల బంగారమ్మగుట్ట లో, మస్క్యూలర్ డ్రిస్ట్రోపి తో బాధ పడుతున్నవారిని పరామర్శించారు. ఈ వ్యాధి జనటికల్ ప్రాబ్లెమ్ వలన వచ్చినదని, మెడికల్ గ ట్రీట్మెంట్ లేదని, తెలిపినారు. ఆర్థిక సహాయం గురించి, సంబంధిత అధికారులతో మాట్లాడతానని తెలిపినారు. కీ బాధితులకు ఫిజియో తేరఫి ఉచితముగా చేయుటకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,ఫోన్ లో జిల్లా కో ఆర్డినేటర్ ఆసుపత్రి సేవలు అధికారిని సంప్రదించి బాధితులకు వెంటనే అవసరమైన ఫిజియోతేరఫి సేవలను ఉచితముగా అందించవలసినదిగా చెప్పారు.వెంటనే జిల్లా కోఆర్డినేటర్ ఆసుపత్రి సేవలు అధికారి అంగీకరించి వారికీ సకాలములో అవసరమైన సేవలు అందిస్తాము అని తెలిపినారు. అదేవిధముగా బాధితులకు అవసరమైన ఉపకరణములను మరియు ఆర్థికపరమైన ప్రోత్సాహములు అందుబాటులో ఉన్నచో వారికీ మంజూరు చేయవలసినదిగా కోరినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బాధితులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటాము అని అవసరమైన సహాయ సహకారము ప్రభుత్వము ద్వారా అందిస్తాము అని తెలిపినారు. ఈ కార్యక్రమములో ముండ్లమూరు వైద్యాధికారిణి డాక్టర్ జాస్మిన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణరావు, ఏ.యన్.యమ్స్ . ఆషా లు పాల్గొన్నారు.

# త్వరలో చిలకలూరిపేటలో ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు

## - ఎమ్మెల్యే ప్రత్తిపాటి



(అగ్ని ప్రతినిధి, చిలకలూరిపేట)

చిలకలూరిపేటలో ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. హైదరాబాద్, విజయవాడ నగరాల మాదిరిగా పట్టణ ప్రజల కోసం ఫుడ్‌స్ట్రీట్ సిద్ధం చేస్తామన్నారు.అందుకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయాలని మున్సిపల్, పోలీసు శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఏర్పాటు చేసిన స్టార్స్ లో రుచికరమైన, నాణ్యమైన వంటలను అందించాలని సూచించారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)